నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

జగిత్యాల, జూన్ 18: పట్టణంలోని పద్మ నాయక మినీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఉదయం 10 గంటలకు జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

బస్సులు నడపాలని వినతి

కథలాపూర్, జూన్ 18: మండలంలోని తాండ్యాల, గంభీర్‌పూర్ రూట్‌లో బస్సు నడపాలని విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతిప్రతం ఇచ్చినట్లు తాండ్యాల మాజీ సర్పంచ్ గడీల గంగప్రసాద్ మంగళవారం తెలిపారు. గతంలో ఈ రూట్‌లో బస్సు 8 ట్రిప్పులు నడిపారని, ప్రస్తుతం 4 ట్రిప్పులే నడపడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు విన్నవించారు. అలాగే, కథలాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు మరో ట్రిప్పు బస్సు నడపాలని కోరారు.

బావిలో దూకి ఒకరి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, జూన్ 18: మండలంలోని బండలింగాపూర్‌కు చెందిన ఓస నర్సయ్య(55) బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... నర్సయ్య మద్యానికి బానిసైనట్లు తెలిపారు. ఈ నెల 16న రాత్రి మద్యం మత్తులో కుటుంబ సభ్యులతో గొడవపడినట్లు పేర్కొన్నారు. అర్ధరాత్రి సమయంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇండ్లల్లో వెతుకగా ఆచూకీ దొరకలేదు. కాగా, మంగళవారం గ్రామశివారులోని ఓ వ్యవసాయ బావిలో మృతదేహం తేలింది. నర్సయ్య భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మొహ్మద్ రజాఖాన్ S/o. చాంద్‌ఖాన్, R/o. సుతారిపేట్, జగిత్యాల టౌన్ & జిల్లా గారు మార్టిగేజ్ లోను నిమిత్తము జగిత్యాల టౌన్‌లోని జెండామహల్లా ఏరియాలో 134 చ.గ.లలో గల టైల్డ్ ఇల్లు నెం. 5-6-96/1 గల దానిని నాక్షయింటు HIRANANDANI FINANCIAL SERVICES PVT LTD కరీంనగర్ బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ మొహ్మద్ రజాఖాన్ గారు ఇట్టి ఇంటిని జీనత్ కౌసర్@ కౌసర్ W/o. Md. అబ్దుల్ రహమాన్, R/o. ఉస్మాన్‌పుర, జగిత్యాల టౌన్ గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.1759/2022 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ సేలీడీడ్ నెం. 3289/2012 గలది పోయినదని మొహ్మద్ రజాఖాన్ గారు తెలిపినారు. ఇట్టి దస్తావేజు పై గాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో "హీరానందని ఫైనాన్షియల్ సర్వీసేల్ ప్రై॥లి॥ కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: **సాన చంద్రమోహన్**
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999

నమస్తే తెలంగాణ CLASSIFIED
EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఈ-పాస్ యంత్రం ద్వారానే రసీదు ఇవ్వాలి

- జిల్లా వ్యవసాయాధికారి వాణి
- మెట్‌పల్లి మండలంలోని ఎరువుల దుకాణాల తనిఖీ

బండలింగాపూర్‌లోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఏవో వాణి

మెట్‌పల్లి రూరల్, జూన్ 18: ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు చేసే రైతులకు ఈ-పాస్ యంత్రం ద్వారానే రసీదు ఇవ్వాలని జిల్లా వ్యవసాయాధికారి వాణి ఫర్టిలైజర్ దుకాణాల యజమానులను ఆదేశించారు. మెట్‌పల్లి మండలం వెల్లుల్ల, బండలింగాపూర్, మెట్‌పల్లిలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలతో పాటు మెట్‌పల్లి విశాల సహకార సంఘంలో మంగళవారం ఆమె తనిఖీలు చేపట్టారు. బండలింగాపూర్‌లోని ఓ ఫర్టిలైజర్ దుకాణ నిర్వాహకుడు లైసెన్స్ అప్‌డేట్ చేసుకోలేదని, ఫెస్టిసైడ్‌కు సంబంధించిన రికార్డులు సమర్పించలేదని గుర్తించారు. దీంతో లైసెన్స్ అప్‌డేట్ చేసుకునే వరకూ పురుగుల మందులు విక్రయించవద్దని సూచించారు. అలాగే, ఆయా దుకాణాలు, సహకార సంఘంలో ఉన్న స్టాక్, ఈ-పాస్ మిషన్ ద్వారా ఇచ్చిన రసీదుల వివరాలను తెలుసుకున్నారు. ఎరువులు కొనుగోలు చేసే వారికి ఈ-పాస్ బిల్లు, పురుగు మందులు కొనుగోలు చేస్తే రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. నిబంధనల ప్రకారమే విక్రయాలు చేపట్టాలని, నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కస్టమర్ హైరింగ్ సెంటర్‌లో అందుబాటులో ఉన్న వరి నాటు వేసే యంత్రం, డ్రమ్ సీడర్, తైవాన్ స్ప్రేయర్

అందుబాటులో వ్యవసాయ పరికరాలు

- రాములపల్లిలో జ్యోతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో కస్టమర్ హైరింగ్ సెంటర్ ఏర్పాటు

పెగడపల్లి, జూన్ 18: మండలంలోని రాములపల్లి గ్రామంలో జ్యోతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో కస్టమర్ హైరింగ్ సెంటర్ (వ్యవసాయ పరికరాలు, యంత్రాల అద్దె కేంద్రం) ఏర్పాటు చేశారు. రూ. 8 లక్షలతో వరి నాటు వేసే యంత్రం, రూ. లక్షతో 2 తైవాన్ స్ప్రేయర్లు, 2 డ్రమ్ సీడర్లు, గడ్డి కటింగ్ యంత్రం, పంట చేలల్లో కోతులు, పక్షులు, అడవి పందుల బెడదను నివారించేందుకు గానూ 4 కార్బేట్ గన్నులు కొనుగోలు చేసినట్లు సంఘం సభ్యులు తెలిపారు. యంత్రాలను మండలంలోని రైతులకు తక్కువ ధరకే అద్దెకు ఇస్తామని పేర్కొన్నారు. అవసరమున్న రైతులు సెల్ నంబర్ 99085 90200లో సంప్రదించాలని కోరారు.

సద్వినియోగం చేసుకోవాలి

జ్యోతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో రైతుల సౌకర్యార్థం కస్టమర్ హైరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. రైతులకు తక్కువ ధరకే యంత్రాలను అద్దెకు ఇస్తున్నారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలి. **-సమత, ఐకేపీ ఏపీఎం**

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్

మేడిపల్లి, జూన్ 18: సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో ఎన్ శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా, ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో మాట్లాడుతూ, వానకాలంలో ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల వంటశాలను పరిశీలించారు. డాక్టర్ ప్రవీణ్ చంద్ర, సీహెచ్‌ఎస్ దేవన్న, పీహెచ్‌ఎన్ భారతలక్ష్మి, సూపర్‌వైజర్లు పద్మలత, పుష్ప, ఫార్మసిస్ట్ గిరిధర్, ల్యాబ్ టెక్నీషియన్ విజయ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

- ఎస్పీ అశోక్ కుమార్

ఎస్పీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న డీఎస్పీ

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 18: జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తానని ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం సన్‌ప్రీత్ సింగ్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజా భద్రతే లక్ష్యంగా ముందుకు సాగుతానని వెల్లడించారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించనున్నట్లు చెప్పారు. అంతకు ముందు ఎస్పీని జిల్లా పోలీస్ అధికారులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

ఇంటెలిజెన్స్ ఎస్పీ రాజమహేంద్రనాయక్‌ను సత్కరిస్తున్న ఈవో చంద్రశేఖర్

మల్యాల, జూన్ 18: కొండగట్టు అంజన్న సన్నిధానంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొన్నది. దొంగలమర్రి నుంచి కొండగట్టు ఆలయం వరకు మూడు కిలోమీటర్ల మేర భక్తుల వాహనాలతో ట్రాఫిక్ జామ్ కాగా, స్వామి వారి దర్శనానికి సుమారు 2 గంటల సమయం పట్టింది. ఆలయ ఈవో ఆకునూరి చంద్రశేఖర్ భక్తుల రద్దీని బట్టి ఆలయ సిబ్బందికి సమాచారం చేరవేయడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లను క్రమబద్ధీకరించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే, స్వామి వారిని కరీంనగర్ ఇంటెలిజెన్స్ ఎస్పీ రాజమహేంద్రనాయక్, జగిత్యాల అదనపు ఎస్పీ వినోద్‌కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆశీర్వచనం చేయగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు. మంగళవారం స్వామి వారిని సుమారు 30 వేల మంది వరకు దర్శించుకుంటారని, ఆలయానికి సుమారు వివిధ సేవల రూపంలో రూ. 12 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సునీల్, శ్రీనివాసశర్మ, చంద్రశేఖర్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు సంపత్, బండ లక్ష్మారెడ్డి, లక్ష్మీరాజం పాల్గొన్నారు.

నేడు కొండగట్టుకు కేంద్రమంత్రి రాక

మల్యాల, జూన్ 18: కొండగట్టు అంజన్న ఆలయానికి బుధవారం కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వస్తున్నట్లు బీజేపీ మండలాధ్యక్షుడు శ్రవణ్‌రెడ్డి, నాయకుడు గాజుల మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పార్టీ శ్రేణులు, పలు పథాధికారులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వాగతం పలుకాలని కోరారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీపై అవగాహన

గొల్లపల్లి: మాట్లాడుతున్న డాక్టర్ నరేశ్

కథలాపూర్, జూన్ 18: కథలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలకు మంగళవారం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సింధూజ మాట్లాడుతూ, ఈనెల 20న ఏడాది నుంచి 19 ఏళ్ల వయసు గల వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. కథలాపూర్ పీహెచ్‌సీ పరిధిలో 6 వేలు, అంబారిపేట పీహెచ్‌సీ పరిధిలో 6 వేల మంది ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, హెల్త్ సూపర్‌వైజర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి, జూన్ 18: గొల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు నరేశ్ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ, మండలంలో ఏడాది నుంచి 19 సంవత్సరాలు నిండిన వారు 10,590 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లో ఈనెల 20న విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. పాఠశాలకు వెళ్లని వారికి ఈ నెల 27న వేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాం రెడ్డి, సీహెచ్‌వో శ్రీధర్, సూపర్‌వైజర్లు నరేందర్, రమేశ్, శారద, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

రైతులకు అవగాహన

సారంగాపూర్/ఇబ్రహీంపట్నం, జూన్ 18: మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విత్తనాల ఎంపిక, పంటల సాగుకు సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. వరి, ఇతర పంటల సాగుపై శాస్త్రవేత్తలు, ఆదర్శ రైతులు వివరించారు. కార్యక్రమంలో ఏవో తిరుపతి నాయక్, ఏఈవో వెంకటేశ్, ఆదర్శ రైతులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం రైతు వేదికలో జిల్లా వ్యవసాయాధికారి వాణి, మండల వ్యవసాయాధికారి దీపిక, సింగిల్ విండో చైర్మన్ గోపీ, ఏఈవోలు శ్యాం, నరేశ్, హరీశ్, రవళి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బంగారు పెద్దమ్మ ఆలయంలో పూజలు

మారుతీనగర్, జూన్ 18: మెట్‌పల్లి పట్టణ శివారులోని బంగారు పెద్దమ్మ ఆలయంలో మంగళవారం కల్యాణ కాత్యాయనీ దేవి వ్రతాన్ని అర్చకుడు మదన్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మేడిపల్లి, జూన్ 18: భీమారం మండలం లింగంపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో 2006-07 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. విద్యార్థులంతా ఒకచోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన

మద్దులపల్లి కేంద్రంలో చిన్నారికి అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్‌వాడీ టీచర్

పెగడపల్లి, జూన్ 18: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర మాట్లాడుతూ, 3 నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. చిన్నారులకు ఆటపాటలతో ఆంగ్ల మాధ్యమంలో విద్యనందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

జీలుగు పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వాణి

ఇబ్రహీంపట్నం, జూన్ 18: మండల కేంద్రంలో సాగు చేసిన పంటలను జిల్లా వ్యవసాయాధికారి వాణి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జీలుగు పంటను 45 రోజుల తర్వాత పూత దశలో భూమిలో కలియదున్నాలని రైతులకు సూచించారు. భూమిలో కలియదున్నడం ద్వారా భూమి సారవంతంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దీపిక, ఏఈవో నరేశ్, హరీశ్, శ్యాం, రవళి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల నిరసన

మెట్‌పల్లి, జూన్ 18: బంగారం రికవరీ పేరిట పోలీసుల వేధింపులను ఆపాలని స్వర్ణకారుల సంఘం నాయకులు మెట్‌పల్లిలో మంగళవారం నిరసన తెలిపారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో రికవరీ పేరిట పోలీసుల వేధింపులకు వ్యతిరేకంగా స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు చేపట్టిన ఆమరణ దీక్షకు మద్దతుగా స్థానిక సబ్‌కలెక్టర్, తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ఆయా కార్యాలయాల్లో అందజేశారు. కార్యక్రమంలో స్వర్ణకార సంఘం పట్టణాధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి, బంగారం వర్తక సంఘం అధ్యక్షుడు నాంపల్లి మారుతి, నాయకులు ఇల్లెందుల శ్రీధర్, నటరాజ్, సంజీవ్, మహేందర్, గిరిధర్, ఆనంద్, భూమయ్య, అంజయ్య, సతీశ్, ఇల్లెందుల శ్రీనివాస్, రమేశ్, ప్రకాశ్, భూమేశ్వర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతి పత్రం ఇస్తున్న స్వర్ణకార సంఘం సభ్యులు

అంగన్‌వాడీ ఆయా మృతి

మల్యాల, జూన్ 18: మండలంలోని తాటిపల్లి అంగన్‌వాడీ కేంద్రం-1లో ఆయాగా పనిచేస్తున్న చెక్కపల్లి రాజవ్వ మంగళవారం మృతి చెందింది. బాధిత కుటుంబసభ్యులకు ప్రభుత్వం తరపున రూ. పది వేల నగదును ఐసీడీఎస్ సీడీపీవో నర్సింగరాణి, ముత్యంపేట సెక్టార్ సూపర్‌వైజర్ పవిత్ర అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయాల సంఘం నాయకురాలు రజిత, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల నిరసన

గ్రామ పంచాయతీ వద్ద నిరసన తెలుపుతున్న ఉపాధి హామీ కూలీలు

ఇబ్రహీంపట్నం, జూన్ 18: ఎర్రండి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట మంగళవారం ఉపాధి హామీ కూలీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో పని చేసిన బాషా అనే ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతికి పాల్పడగా, అప్పటి కలెక్టర్ శరత్‌కుమార్ సస్పెండ్ చేశారని చెప్పారు. తిరిగి ఆయననే నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని పేర్కొన్నారు. అతడిని తిరిగి విధుల్లోకి తీసుకుంటే తాము పని చేయమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సుభాశ్‌నే కొనసాగించాలని పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే.. శిలాఫలకం ధ్వంసం

ధ్వంసం చేసిన శిలాఫలకం

కోరుట్ల రూరల్, జూన్ 18: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని ఓర్వలేకే కొందరు కావాలని శిలాఫలకాన్ని ధ్వంసం చేశారని మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సారెడ్డి మండిపడ్డారు. కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో నాగులమ్మ కల్యాణ మండపాన్ని రూ.13లక్షలతో నిర్మించామని, అభివృద్ధిని చూసి ఓర్వలేని కొంతమంది నాయకులు శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

విద్యార్థులకు అభినందన

ఇబ్రహీంపట్నం, జూన్ 18 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎస్ సహస్ర, డీ వైష్ణవి, ఎల్. ధర్మతేజ జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దాసరి నవీన్ మంగళవారం తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

పరామర్శ

కోరుట్ల రూరల్, జూన్ 18: మాదాపూర్ గ్రామంలో సహకార సంఘం మాజీ అధ్యక్షుడు కట్కం రాజిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా, మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు కొంతం రాజం, తిరుమల గంగాధర్, ఎంపీటీసీ చేపూరి కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు బోనపెల్లి సత్యంరావు, నాయకులు ఏలేటి మహిపాల్‌రెడ్డి, లచ్చన్న, రాజశేఖర్, మల్లారెడ్డి, నర్సయ్య, రాజిరెడ్డి, తదితరులున్నారు.

'కిసాన్ సమ్మాన్'తో రైతుకు భరోసా

జమ్మికుంట, జూన్18: రైతుల ఆర్థికాభివృద్ధికి చేయూతనిచ్చేందుకే పీఎం కిసాన్ సమ్మాన్ యోజన తీసుకువచ్చామని, ఈ స్కీంతో రైతుకు భరోసాగా నిలుస్తున్నదని కేంద్ర జలశక్తి, రైల్వేశాఖ సహాయ మంత్రి వీ సోమన్న పేర్కొన్నారు. 17వ విడుత కిసాన్ సమ్మాన్ నిధులను మంగళవారం వారణాసిలో ప్రధాని మోదీ విడుదల చేయగా, అందుకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాన్ని జమ్మికుంట కేవీకేలో వీక్షించేందుకు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా ఆయన హాజరై, మాట్లాడారు. కిసాన్ సమ్మాన్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 2019లో పథకం ప్రారంభం కాగా, రైతులకు రూ.20 వేల కోట్లు విడుదల చేశామని చెప్పారు.

రైతులకు రూ.75వేల కోట్లిచ్చిన ఘనత కేసీఆర్‌దే: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

ప్రధాన మోదీ కిసాన్ సమ్మాన్ యోజన కింద 29రాష్ట్రాలకు రూ.20వేల కోట్లిస్తే, రాష్ట్రంలోని రైతాంగానికి రూ.75వేల కోట్లిచ్చిన ఘనత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌దని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కొనియాడారు. సీఎంగా కేసీఆర్ రైతు బంధు, రైతుబీమా, 24గంటల విద్యుత్, కాళేశ్వరంతో సాగునీటికి ఇబ్బంది లేకుండా చేశారని కొనియాడారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే దేశంలో అమలు చేస్తున్నారని చెప్పారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

సీజనల్ వ్యాధులపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి శ్రావణ్

వెల్గటూర్, జూన్ 18: ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి శ్రావణ్ సూచించారు. కుమ్మరిపల్లిలోని మోడల్ స్కూల్, కస్తూర్బా విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, వర్షానికి బావుల్లో, చెరువుల్లో కొత్త నీరు చేరడంతో కలుషితమయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం ఈ నెల 20న చేపట్టే ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంపై మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్ శేఖర్, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, ఎంపీవోలు శ్రీనివాస్, అనిల్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కట్ల శ్రీనివాస్, ఎస్‌వో దీప, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన యువకులకు సత్కారం

యువకులను సత్కరిస్తున్న నాయకులు

కోరుట్ల, జూన్ 18: పట్టణంలోని సీ ప్రభాకర్ గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకులను బుధవారం సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ గౌరవాధ్యక్షుడు చెన్న విశ్వనాథం, అధ్యక్షుడు రాస భూమయ్య, ఉపాధ్యక్షుడు సుతారి రాములు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, మౌలానా, భూమేశ్వర్, గంగమణి, రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బందిని సన్మానించిన మంత్రి

తెలంగాణచౌక్, జూన్ 18: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం ఒడిశా రాష్ట్రానికి చెందిన వలస కూలీ కుమారికి ప్రసవం చేసిన ఆర్టీసీ సిబ్బందిని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా సన్మానించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్షలో పాల్గొన్న మంత్రి.. అత్యవసరంగా ప్రసవం కోసం ఏ